మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, అక్టోబర్ 13, 2023 పేజీలు :

నేటి నుంచి 9వ తెలంగాణ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు

-ప్రిన్సిపాల్ టిఎస్అర్ డబ్ల్యూఎస్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాయపర్తి

రాయపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : ప్రిన్సిపాల్ టిఎస్అర్ డబ్ల్యూఎస్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాయపర్తి. రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో తొమ్మిదవ జోనల్ స్థాయి (క్రీడోత్సవాలు) నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం క్రీడోత్సవాలు ప్రారంభం అవుతాయని ఈ క్రింది లలో వరంగల్ హనుమకొండ కం మహబూబాద్ జిల్లాల పరిధిలోని 14 పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొంటాయి అన్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి 85 మంది విద్యార్థినులు మొత్తంగా 14 పాఠశాల నుండి 1190 మంది బాలికలు పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడలు మూడు విభాగాలుగా జరుగుతాయని అండర్ 14, 17, 19 వయస్సుల విద్యార్థులకు నిర్వహించబడతాయన్నారు . ఈ పోటీలలో వాలీబాల్ బ్యాట్మెంటన్ కబడ్డి క్యారమ్స్ మొత్తం ఎనిమిది క్రీడల్లో పోటీలు ఉంటాయన్నారు అత్లేటిక్స్ విభాగంలో 100 మీటర్లు 200 మీటర్లు 400 మీటర్లు 800 మీటర్లు 1500 మీటర్లు మూడువేల మీటర్లు 11 రకాల పోటీలు నిర్వహించబడతాయని అన్నా రు. దీనికిగాను విద్యార్థులకు పాఠశాలలో వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ క్రీడలు విజయవంతంగా నిర్వహించడం కోసం ఉపాధ్యాయులతో కమిటీలు వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ములుగు భూపాలపల్లి జిల్లాల కోఆర్డినేటర్లు ఉమామహేశ్వరి ,సమ్మయ్య యాదగిరి, బిక్షపతి పరిశీలకులుగా ఏర్పాటు పాఠశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు ఇన్చార్జిగా వరంగల్ రూరల్ కోఆర్డినేటర్ విద్యారాణి ప్రధాన పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవి సునీల్ ప్రభ వెంకటేశ్వర్లు నాజియా దేవి ప్రసాద్ ఆర్ఎస్సి ప్రభావతి కలమ్మ హేమ పాల్గొన్నారు.

మూడు రమేష్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకుడు

రాయపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి %డ% ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు గురువారం రాయపర్తి మండలం ఏ.కే.తండ గ్రామానికి చెందిన బి.ఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డ్ నెంబర్ మూడు రమేష్ కాలుకు గాయమై వరంగల్ బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండుగా వారిని హాస్పిటల్ కు వెల్లి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మంత్రి పీ. ఏ .మార్గం సారంగం,తదితరులు పాల్గొన్నారు.

లహరి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

రాయపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఆటలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారని పాఠశాల హెచ్ఎం రవిచందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి ప్రవర్తలతో ఆడుకునే ఆట బతుకమ్మ అన్నారు ఈ సందర్భంగా తల్లిదండ్రులను పూజించారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అవంతిక భానుప్రియ, రాజేశ్వరి మహిని మహిని, ఇది శ్రీ నవ్య ప్రియశ్రీ తదితరులు పాల్గొన్నారు అలాగే ఉపాధ్యాయులు ఉమారాణి, రాజు సబితా భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

జఫర్‌గడ్, అక్టోబర్ 12, మనం న్యూస్ : జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన తాటికాయల బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ గురుకుల స్టేషన్ ఘనపూర్ లో చదువుకున్న చిన్న నాటి విద్యార్థులు 2004-05 పదవ తరగతి మిత్రులందరూ కలిసి అతని కుటుంబానికి రూ.63 వేలను అతని కుమారుడు భవిష్యత్ లో ఉన్నత చదువుల కోసం ఫిక్స్ డిపాజిట్ చేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ రాజబాబు, కుమారస్వామి, రంజిత్,సునీల్,పదవ తరగతి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి అభివృద్ధి కోసం కనకదుర్గమ్మ ను దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి దంపతులు

పాలకుర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో వెలసిన కనకదుర్గమ్మ ను తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశ్వకర్మ యోజన నమోదు

నర్మెట్ట, అక్టోబర్ 12, మనం న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యువజన పథకం ఉచిత నమోదు కార్యక్రమాన్ని మండలంలోని వెల్దండలో గురువారం శక్తి కేంద్ర ఇన్చార్జ్ శాతల్లి రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 18 బీసీ కులాలలో వారి కులవృత్తులను అభివృద్ధి చేయడం కోసం కుటుంబంలో ఒకరికి వడ్డీ లేని రూపాయలు మూడు లక్షల రుణం అందించబడుతుందని తెలిపారు అర్హులైన వారు తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డుతో వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు కార్యక్రమంలో మండల కార్యదర్శి సంతోష్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు అవినాష్ బూత్ అధ్యక్షులు కిరణ్ రాజు బ్రహ్మం శ్రీనివాస్ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు

యువత క్రీడల్లో రాణించాలి

ఇబ్రహీంపట్నం అక్టోబర్(12) మనం న్యూస్ : యువత క్రీడల్లో రాణించాలని జగిత్యాల జిల్లా కోరుట్ల నియెజికవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కేసీఆర్ కాలని స్టేడియంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. కొన్నిరోజుల క్రితం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలునేమూరి లత, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనా రాయణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కాగా ఈ టోర్నమెంట్లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి 82 జట్లు పాల్గొన్న యి కోరుట్లకు చెందినయంగ్ స్టార్ టీం విజేతగా, మెట్ పల్లికి చెందిన ఎంసీఏ టీంరన్నరప్ గా నిలిచాయి. బహుమతుల పంపిణీ కార్యక్రమానికి డాక్టర్ సంజయ్ హాజరై విజేతలకువిజేతలకు ట్రోఫీలను అందజేస్తున్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ట్రోఫీతోపాటు విజేతకు రుపాయలు 35వేలు, రన్నరు రుపాయలు 15వేలనగదును అందించారు. బెస్ట్ ప్లేయర్లకు షీల్డు లను అందజేశారు. అనంతరం డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపైదృష్టి సారించాలన్నారు. క్రీడల వల్ల శారీరక దృడత్వం పెంపొందుతుందన్నారు.

ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న

బెరాకా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రె ఏసుపాదం, ప్రభావతి ఏసుపాదం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 12, మనం న్యూస్ : బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గోకుల్ ఫ్లాట్స్ గృహ కూడికలో ఉపవాస ప్రార్ధన లో బెరాకా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ ఏసుపాదం, ప్రభావతి ఏసుపాదం పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వాసులు ఆత్మీయంగా ఎంతో బలపడ్డారు.

సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో

ఘనంగా బతుకమ్మ వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 12, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మెన్కంది విజయ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కూల్ టీచర్లు రకరకాల పూలను తెచ్చి బతుకమ్మలను అందంగా అలంకరించి,నృత్యాలు చేస్తూ సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటం ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ ఆవశ్యకతను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు జె కవిత, ముదురు పద్మ, కుండె లావణ్య,రోజా రాణి, రోజా, శైలజ,సంధ్య,సునీత, జి కవిత, సృజన, రాస మల్ల రజిత, డి స్రవంతి, శిరీష పాల్గొన్నారు.

ఇటిక్యాల ఉన్నతపాఠశాలలో బతుకమ్మ సంబరాలు

రాయికల్ ,అక్టోబర్ 12 మనం న్యూస్: ఇటిక్యాల పిల్లలు ఉయ్యాలో ఇల్లిల్లూ తిరిగేరు ఉయ్యాలో తీరొక్క పూలను ఉయ్యాలో సేకరించి తెచ్చారు ఉయ్యాలో ఉన్నతపాఠశాలలో ఉయ్యాలో బతుకమ్మ సంబరాలు ఉయ్యాలో పాఠాలతో పాటు ఉయ్యాలో సంస్కృతి ని నేర్చిరి ఉయ్యాలో అంటూ రాయికల్ మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం యం.శేఖర్ చెరుకు మహేశ్వర శర్మ ఎద్దండి రమేష్ శాంతాకుమారి స్వర్ణలత ఖాజా జియావోద్దీన్ వి.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు బతుకమ్మ పండుగ గొప్పదనం ను తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ వివరించారు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద పండుగ . భాద్రపద అమావాస్య నుంచి ఆశ్వీజ మాస శుద్ధ నవమి వరకు బతుకమ్మ పండుగను బాలికలు యువతులు మహిళలు ధనిక పేద చిన్నా పెద్ద తేడా లేకుండా ఎంతో సంబరంగా చేసుకుంటారు .ప్రకృతిని ఆధారం చేసుకుని భక్తిపారవశ్యంతో బతుకమ్మ తల్లిని కొలుస్తారు .ప్రకృతి అందాలను చాటి చెప్పే పండుగ ఇది .ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, గుమ్మడి,బంతి చేమంతి, గోరింటా, పట్టుకుచ్చులు, కట్ల, రుద్రాక్ష, బీర, గన్నేరు తదితర రకరకాల పూవులను సేకరించి బతుకమ్మను క్రమ పద్ధతిలో పేరుస్తారు పూలతో దేవతలను ఆరాధించడం సహజం. కానీ పూలనే దేవతగా భావించి పూజించడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.పూలను గౌరీదేవిలా ఆరాధిస్తారు. తొమ్మిది రోజులపాటు ఆలయ ప్రాంగణాల్లోనూ మైదానంలోనూ ఇళ్ళ ముంగిళ్ళలోను బతుకమ్మ నుంచి మహిళలు బతుకమ్మ చుట్టూ చప్పట్లతో పాటలు పాడుతూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఇలాంటి పాటలతో ఆనందంగా గడుపుతారు. బతుకమ్మ నిమజ్జనం చేసి ప్రత్యేకంగా తయారు చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారు తమకు ఎలాంటి ఆపదలు రాకూడదని తమ కుటుంబాలు చల్లగా ఉండాలని బతుకమ్మను కోరుకుంటారు జీవితంలో ఒడిదుడుకులను అధిగమించి జీవితాన్ని చక్కదిద్దుకొనే తీరును బతుకమ్మ పాటలు వివరిస్తూ ఉంటాయని అన్నారు బతుకమ్మ పాటల్లో రకరకాలు పాటలు మన తెలంగాణ సాంస్కృతిని సాంప్రదాయాన్ని తెలియజేస్తూ ఉంటాయని చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు.

జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చి వేత

రాయపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్: రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై ప్రమాదకరంగా ఉండి, వాహనాల చొడకులకుకు ప్రయాణానికి ఇబ్బంది కరంగా మారి, పలు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్న గుంతలను బుదవారం స్థానిక పోలీస్ వారు ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పూడ్చడం జరిగింది. దీంతో వివిధ గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు.

బెస్ట్ స్టేట్ ఆశ వర్కర్‌గా తాళ్లపల్లి సుశీలకి అవార్డు

హన్మకొండ, అర్టోబర్ 12, మనం న్యూస్ : వడ్డేపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న తాళ్లపల్లి సుశీల కి బెస్ట్ స్టేట్ ఆశ వర్కర్ గా కేంద్ర శిశు సంక్షేమ మహిళ అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ చేతుల మీదుగా న్యూఢిల్లీలో అవార్డు తీసుకోవడం జరిగింది.

ఎస్వీఎన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

కాజీపేట, అక్టోబర్ 12, మనం న్యూస్: ఖాజీపేట విష్ణుపురిలోని యస్‌విఎన్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు గురువారం పాఠశాల కరెస్పాండెంట్ చేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల నుండే విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తెలియజేయాలని, భారతీయ ఆధ్యాత్మిక ఎంతో ఉన్నతమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, సరిత, వీణ, మాధవి, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహార కిట్స్ పంపిణీ

Supply of Health Mix for
Pregnant / Lactating Mothers

వెంకటాపురం నూగురు, అక్టోబర్ 12, మనం న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో గల 5 పంచాయతీ ల్లో ఉన్నటువంటి గర్భిణి స్త్రీలకు గురువారం పోషకాహార కిట్ కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అరవై మందికి అందజేయటం జరిగింది. ఆలుబాక సర్పంచ్ ఆదిలక్ష్మి, బోధాపురం సర్పంచ్ రాధ, ఆరోగ్య సూపర్‌వైజర్ రామలక్ష్మి ల చేతుల మీదుగా కిట్ ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య సూపర్ వైజర్ రామలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు అయిన మునగాకు లాంటి ఆహారం తీసుకోవాలని, ఆశా వర్కర్లు మీ గ్రామానికి వచ్చినపుడు ఏటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలన్నారు. మంచి నీరు ఎక్కువగా తీసుకోవటం వల్ల డెలివరీ అయినప్పుడు ప్రసవానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాని కి ఎంఎల్‌హెచ్ పీ మనోహర్, సరిత, ఏఎన్ఎం లు ధనలక్ష్మి, వరలక్ష్మి, ఆశా వర్కర్లు, కాఫిడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, వెంకటాపురం, వాజేడు మండలాల సంస్థ సిబ్బంది ప్రశాంత్, నరేష్, ఇందిర, పద్మ, ఉషా, రమాదేవి, స్వరూప, భాస్కర్, ప్రసాద్, సుజల పాల్గొన్నారు.

తిమ్మరాయనపాడ్‌లో గడప గడపకు కాంగ్రెస్

REDMI NOTE 9

-విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్నీ బొంద పెట్టాలి గోపాల్ నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ఏటుకూరి జయరాజ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు

చెన్నారావు పేట, అక్టోబర్ 12, మనం న్యూస్ : విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఎటుకూరి జయరాజ్ అన్నారు. చెన్నారవు పేట మండలం తిమ్మరాయన ప హాడ్ గ్రామంలో కాంగ్రెస్ అధ్యక్షులు క్లస్టర్ బాద్యులు జిల్లా కార్యదర్శి మొగిలి, వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో నవంబర్ 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అద్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిష్యథ్ ని అంధకారంలో నెట్టిన ఘనుడు కేసీఆర్ అని నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్ల కి సరిగ్గా పరీక్షా నిర్వహించలేని అసమర్థుడు కేసీఆర్ అని మండి పడ్డారు. విద్యార్థులు ఆత్మహత్య లు చేసుకునే పరిస్థితి కి కారణము కేసీఆర్ అని విద్యార్థుల ఉసురు కేసీఆర్ కి తగులుతుందని అన్నారు. ఇటీవల తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల లోపు ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు, తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, నిరుద్యోగులు కోరుకున్న పాలనను అందించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలకులు గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఎలాగూ ఓడిపోతామని తెలిసి కల్లబొల్లి మాటలు చెప్పి తప్పించుకు తిరిగే నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రతి నెల 2,500, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం రైతు భరోసా పథకంలో ప్రతి ఏటారైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15,000 రూ, భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు, వరి పంటకు క్వింటాలుకు 500 రూ బోనస్, గృహ జ్యోతి పథకంలో ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం & 5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం, యువ వికాసం పథకంలోవిద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, 4000 నెలవారి పింఛన్, 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా,రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతినెల 4 వేల రూపాయల నిరుద్యోగ భృతి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామని గడప గడపకు తిరిగి వివరించారు. ఇవన్నీ అర్హులైన పేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, రాబోయే ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, అమీనాబాద్ సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, ఉమ్మడి ఎల్లాయ గూడెం ఎంపీటీసీ జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి రమ భాయి మైబు సింగ్ రాథోడ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్, మండల నాయకులు భూక్య మోహన్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీశ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నాయకులు ఇలాసరపు సురేష్, నవీన్, పాపారావు, బాలజోజి, దేవదానయ్య, జోర్నెస్, హుజుర్, నయీమ్, వకీల్ సాబ్, పాషా, చౌరీ, చౌరీ రాజు, శోభ, బాలయ్య, దాసరి కిషోర్, రషీద్, నిజాం,మంద విజయ్, మంద నరేష్, మాణిక్యం తండా, చెరువు కొమ్ము తండా బూత్ కన్వీనర్ చించవత్ వెంకట్నాయక్, సేవియ, హాథిరామ్, శోభన్, గుగులోత్ మన్ని, బాణోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటిసి వంశీ..

లింగాల ఘనపురం, అక్టోబర్ 12, మనం న్యూస్ : మండలంలోని బండ్లగూడెం గ్రామంలో కాంగ్రేస్ మాజీ సర్పంజ్ ముస్కు మల్లారెడ్డి మరణించగా ఆ కుటుంబాని భారాస రాష్ట్ర యువ నాయకుడు. స్థానిక జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి మరణం కుట్టుంబానికి తీరనిలోటు అని కొనియ్యాడారు. జడ్పీటిసి తో పాటు స్థానిక సర్పంచ్ కాటం విజయ కుమార్. పాక్స్ ఛైర్మన్ బుషిగంపల ఉపేందర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మధుసుదన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, నర్సయ్య చల్లా వెంకట్ రెడ్డి, అంతగల్ల రామ చందర్, ఉప్పుల మధు, శేకర్ రెడ్డి, గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్, మద్దెల మల్లయ్య, రామ చంద్రరెడ్డి, లక్ష్మారెడ్డి, మద్దెల లక్ష్మయ్య. వి సోమిరెడ్డి. మదికొండ చంద్రారెడ్డి, ముస్కు లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

నర్మెట్ట, అక్టోబర్ 12, మన న్యూస్ : మండలంలోని కన్నెబోయిన గూడెం చెందిన టిఆర్ఎస్ నాయకుడు నెల్లుట్ల పరిశరాములు తండ్రి సత్తయ్య 65 అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు కాగా ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాప్రతినిధులు నాయకులూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లా అందించిన రూపాయలు ఐదు వేల తో పాటుగా స్థానిక సర్పంచి కంతి హేమలత రాజలింగం మరో ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు పరామర్శించిన వారిలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ కో ఆర్డినేటర్ నీరటి జన్మదిన శుభాకాంక్షలుసుధాకర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉచ్చింతల లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన గోపాల్ రావు

రాయపర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు గురువారం రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గారే కొమురుమల్లు గురువారం అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి పార్థివా దేహనికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఉగ రామయ్య ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మద్యం మాఫియాను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

పాలకుర్తి, అక్టోబర్ 12, మనం న్యూస్ : నియోజకవర్గ కేంద్రంతో వివిధ గ్రామాలలో మద్య మాఫియాను అరికట్టడంలో ఎక్సేంజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పేరుతున్నా యన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ తెలిపారు గురువారం నియోజకవర్గ కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా.రమేష్ పాల్గొని మాట్లాడుతూ వివిధ గ్రామాలలో వైన్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండటంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని.బెల్టు షాపు వాళ్ళ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు గుల్లా చేస్తూనే మరోవైపు వారి ప్రాణాలతో. చెలగాటం ఆడుతుంటే వైన్ షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపుల దందాను నడిపిస్తుంటే సంబంధిత ఎక్సేంజ్ అధికారులు పట్టించుకోవడంలేదని మద్యం ప్రియులు వాపోతున్నారు. బెల్టు షాపుల వల్ల గ్రామాలలో ఉదయం నుండి మొదలుకొని రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగుడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పాడుతుందని. ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో బెల్ట్ షాపులు వందల సంఖ్యలో వెలుస్తున్నాయని. అసెంబ్లీ ఎన్నికలు సహజీవుగా జరగాలంటే గ్రామాలలో బెల్ట్ షాపులను నియంత్రించాలని. ఇంత జరుగుతున్న ఎక్సేంజ్ అధికారులు చోద్యం చూస్తున్నారు కానీ షాపు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో పేదలు కూలీలు యువకులు లిక్కర్కు అలవాటు పడుతూ మద్యానికి బానిసై పనులకు సైతం వెళ్లకుండా నిత్యం మద్యం మత్తులోనే వారి జీవితం తెల్లారిపోతుందని. మద్యం మత్తులో కుటుంబ కలహాలు ఎక్కువై సంసారాలు బజార్న పడుతున్నాయని బెల్ట్ షాపుల వల్ల మహిళలు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే జడ్సిపోతున్నారని. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తు విడిచి బెల్ట్ షాపులను నియంత్రించాలని అధిక ధరలకు విక్రయిస్తున్న బెల్ట్ షాపుల యజమాన్యంపై చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు ముసుకు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ యాకాంతారావు

పాలకుర్తి, అక్టోబర్12, మనం న్యూస్ : ఎంగిలిపువ్వుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఊర చెరువు వద్ద ఆడపడుచులు బతుకమ్మలు ఆడుకొను ప్రదేశాన్ని, వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం గ్రామ పంచాయితీ కార్యవర్గంతో కలిసి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు పరిశీలించారు, ఈ సందర్భంగా యాకాంతారావు మాట్లాడుతూ ఎంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహణకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో లైటింగ్, సౌండ్ సిస్టం, లతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు, ఆడపడుచులు బతుకమ్మ వేడుకలను ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, వార్డు సభ్యులు కమ్మగాని రమేష్, వీరమనేని హనుమంతరావు, మామిండ్ల లక్ష్మణ్, కమ్మగాని మంజుల-మధు, గాదపాక ఎల్లయ్య, బెల్లి యుగేందర్, సలేంద్ర సోమన్న, మూల వెంకటేశ్వర్లు, అనుముల అంజి రావు, పెనుగొండ రమేష్, గాదపాక యాదగిరి, శివరాత్రి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు,

ఎన్నికల కోడ్‌పై అవగాహన

టేకుమట్ల, అక్టోబర్ 12, మనం న్యూస్: టేకుమట్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రోజున ప్రజా ప్రతినిధులతో ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించారు. టేకుమట్ల తహశీల్దార్ మంజుల మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన కోడ్ విషయంలో నియమాలను తప్పకుండా పాటించాలని గ్రామాలలో ప్రచారాలు సభలు నిర్వహించడానికి సంబంధించిన స్థలం యొక్క యజమాని అనుమతి మరియు వెహికల్స్ సౌండ్స్ బాక్సులు ప్రచార సమయాలను ఆర్డిఓ జిల్లా కలెక్టర్ వద్ద అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. గ్రామాలలో వాల్ పోస్టర్లు గాని వాల్ రైటింగ్ గాని జెండాలుగాని తొలగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిత హెడ్ కానిస్టేబుల్ ఇంతియాజ్ డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్ సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ టీజేఎస్ మండల అధ్యక్షులు అంబాల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనెటి రమేష్ వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం

సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

- స.హ చట్టం జనగామ జిల్లా కార్యదర్శి బైరి భరత్ కుమార్

జఫర్‌గడ్, అక్టోబర్ 12, మనం న్యూస్ : సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం జనగామ జిల్లా కార్యదర్శి బైరి భరత్ కుమార్ జర్నలిస్ట్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబు దారీతనం కోసం ఆర్టీఐ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రజలు కోరిన సమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు అందించాలని సూచించారు.పౌర సమాచార అధికారులు సకాలంలో సమాచారం ఇవ్వకుంటే చట్టం ప్రకారం అప్పీలేట్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు సమాచార హక్కు చట్టం పైన ఏమైనా సమాచారం కావాలంటే ఈ క్రింది నెంబర్ కు 8978693194 సంప్రదించాలని వారు కోరారు.